# వాస్తవం

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

ఆదివారం 01.03.2026

డెయిలీ. కామ్

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి


ప్రభుత్వంపై

## తిరగబడండి

◦ఇరాన్ ప్రజలకు ట్రంప్ పిలుపు ◦అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్తంగా ఇరాన్‌పై దాడులు ◦ధ్రువీకరించిన అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్

అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్తంగా ఇరాన్‌పై చేపట్టిన దాడులను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ధ్రువీకరించారు. ఎన్ని హెచ్చరికలు చేసినా అణుకేంద్రాల పునర్నిర్మాణం, క్షిపణులను అభివృద్ధి చేస్తుండటంతో ఇరాన్‌పై భారీ సైనిక చర్య చేపట్టామని ప్రకటించారు.



2లో..

# భగ్గుమన్న పశ్చిమాసియా

➤ ఇరాన్‌పై ఇజ్రాయిల్,అమెరికా భీకర దాడులు



10లో..

ప్రపంచం మరో పెను యుద్ధం ముంగిట నిలబడిందా? మధ్య ప్రాచ్యం అగ్నిగుండంగా మారుతోందా? శనివారం తెల్లవారుజామున జరిగిన పరిణామాలు చూస్తుంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ఇన్నాళ్లూ షాడో వార్ లేదా నిశబ్ధ యుద్ధం చేసిన ఇజ్రాయెల్,అమెరికా..ఇప్పుడు నేరుగా ఇరాన్ గడ్డపై విరుచుకుపడ్డాయి.టెహ్రాన్ నగరం బాంబుల మోతతో దద్దరిల్లిపోయింది.

ప్రతీకార దాడులకు దిగిన ఇరాన్

ఇజ్రాయెల్ మీద క్షిపణులు, డ్రోన్లతో అటాక్

పశ్చిమాసియాలో యుద్ధ వాతావరణం

ఇరాన్ రక్షణ మంత్రి హతం..ముదురుతున్న యుద్ధం

మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు తీవ్రస్థాయికి చేరుకున్నాయి. అమెరికా బలగాల మోహరింపుతో కొన్ని రోజులుగా నివురుగప్పిన నిప్పులా ఉన్న పశ్చిమాసియా ఈ రోజు ఒక్కసారిగా భగ్గుమంది. ఇరాన్ లక్ష్యంగా అమెరికా తోడుగా ఇజ్రాయెల్ మెరుపు దాడులు చేసింది. తమ సైనిక చర్యను 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ' గా అమెరికా రక్షణశాఖ కార్యాలయం 'పెంటగాన్' పేర్కొంది.ఇక ఇజ్రాయెల్ దాడులను 'ఆపరేషన్ రోరింగ్ లయన్'గా ప్రధాని నెతన్యాహు అభివర్ణించారు. అయితే ఈ దాడులు జరిగిన వెంటనే ఇరాన్ కూడా ప్రతీకార దాడులకు దిగింది. ఇజ్రాయెల్‌పై ఇరాన్ భారీ స్థాయిలో ప్రతీకార దాడులకు దిగడంతో ప్రాంతమంతా యుద్ధ వాతావరణం నెలకొంది. ఈ పరిణామాలతో ఇజ్రాయెల్‌లో ప్రజలు భయాందోళనలకు గురయ్యారు.ఇరాన్ తాజా దాడులకు నేపథ్యం చూస్తే.. కొద్ది గంటల ముందే ఇజ్రాయెల్ - అమెరికా కలిసి ఇరాన్‌పై వైమానిక దాడులు చేశాయి. టెహ్రాన్‌లోని కీలక ప్రాంతాలు, ఇరాన్ సుప్రీం లీడర్ కార్యాలయాల సమీపం, అధ్యక్ష భవనం, నిఘా ప్రధాన కార్యాలయం సహా మొత్తం 30 ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని దాడులు జరిగాయని సమాచారం.

విద్యా కమిషన్ రిపోర్టును

# చెత్తబుట్టలో వేయాలి

తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యా కమిషన్ రిపోర్టును చెత్తబుట్టలో వేయాలని ఎద్దేవా చేశారు. విద్యారంగ అభ్యున్నతి కోసం సిఫారసులేవి? అని ప్రశ్నించారు. టీచర్ల జీతాలను తగ్గించాలని చెప్పడం సిగ్గుచేటని అన్నారు. విద్యావేత్తలులేని విద్యా కమిషన్ ఇదని విమర్శించారు.



- విద్యారంగ అభ్యున్నతి కోసం సిఫారసులేవి?
- టీచర్ల జీతాలను తగ్గించాలని చెప్పడం సిగ్గుచేటు
- విద్యావేత్తలు లేని విద్యా కమిషన్ ఇది
- చాక్ పీసులకు పైసల్లేక, స్కావెంజర్లు లేక స్కూళ్లు అల్లాడుతుంటే పరిష్కార మార్గాలు చూపరా..?
- కనీస ఉత్తీర్ణత మార్కులను 35 నుంచి 45కు పెంచడం దుర్మార్గం
- ఇళ్ల కూల్చివేతలో రేవంత్‌రెడ్డికి గిన్నిస్ రికార్డు ఖాయం
- మావోయిస్టుల విషయంలో రేవంత్‌రెడ్డిది ద్వంద్వ వైఖరి
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆగ్రహం

➤ వివరాలు.. 2లో..

## హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ ప్రారంభించిన ప్రధాని మోదీ



2లో..

రాజస్థాన్‌లోని అజ్మీర్‌లో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. శనివారం రాజస్థాన్‌లో ప్రధాని మోదీ పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా అజ్మీర్‌లో ఆయన ఈ వ్యాక్సినేషన్ ప్రక్రియకు శ్రీకారం చుట్టారు.

♦ మహిళల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను నివారించే లక్ష్యం

♦ 14 సంవత్సరాల వయస్సు గల బాలికలకు దేశవ్యాప్తంగా హ్యూమన్ పాపిల్లోమావైరస్ ( హెచ్‌పీవీ) టీకా

♦ 1.15 కోట్ల మంది బాలికలను లక్ష్యంగా చేసుకుని.. ఈ వ్యాక్సిన్ టీకాలు

శారదా పీఠం భూములపై

## వెనక్కి తగ్గిన సర్కార్

**జలమండలికి కేటాయించిన భూ కేటాయింపులు రద్దు**

**సీఎం రేవంత్ కీలక నిర్ణయం**

**హైదరాబాద్, ఫిబ్రవరి 28 :** కోకాపేట శారదా పీఠం భూములపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. జలమండలికి కేటాయించిన భూ కేటాయింపులు రద్దు చేశారు. ఆ భూములను శారదా పీఠానికే కొనసాగించాలని ఆదేశాలు జారీ చేశారు. నిర్మాణాల తాజాస్థితి తెలియజేయనందుకు.. అధికారులపై సీఎం రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి శ్రీధర్‌బాబును కలిసి వివరాలు ఇవ్వాలని శారదా పీఠం ప్రతినిధులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచిం చారు. కోకాపేట భూముల వ్యవహారంపై ప్రభుత్వం సీరియస్ అయింది.సీఎం రేవంత్‌రెడ్డి శనివారం సచివాలయంలో వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. 99 రోజుల యాక్షన్ ప్లాన్‌పై సమావేశంలో అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై సీఎం దిశానిర్దేశం చేశారు. మార్చి నుంచి జూన్ వరకు 99 రోజుల యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి,సీఎంఓ అధికారులు పాల్గొన్నారు.



# హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ ప్రారంభించిన ప్రధాని మోదీ



♦మహిళల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను నివారించే లక్ష్యం

♦14 సంవత్సరాల వయస్సు గల బాలికలకు దేశవ్యాప్తంగా హ్యూమన్ పాపిల్లోమావై రస్ ( హెచ్‌పీవీ) టీకా

♦1.15 కోట్ల మంది బాలి కలను లక్ష్యంగా చేసుకుని.. ఈ వ్యాక్సిన్ టీకాలు

**జైపూర్, ఫిబ్రవరి 28:** రాజస్థాన్‌లోని అజ్మీర్‌లో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. శనివారం రాజస్థాన్‌లో ప్రధాని మోదీ పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా అజ్మీర్‌లో ఆయన ఈ వ్యాక్సినేషన్ ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. 14 సంవత్సరాల వయస్సు గల బాలికలకు దేశవ్యాప్తంగా హ్యూమన్ పాపిల్లోమావైరస్ ( హెచ్‌పీవీ) టీకా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం ద్వారా అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ప్రతి ఏడాది14 సంవత్సరాల వయస్సు గల సుమారు 1.15 కోట్ల మంది బాలికలను లక్ష్యంగా చేసుకుని.. ఈ వ్యాక్సిన్ టీకాలు వేయనున్నారు. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో ఈ టీకాను ఉచితంగా వేయనున్నారు. మహిళల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను నివారించే లక్ష్యంతో ఈ వ్యాక్సినేషన్‌ను కేంద్రం దేశవ్యాప్తంగా ప్రారంభించిన విషయం విదితమే.

# ప్రభుత్వంపై తిరగబడండి..

○ఇరాన్ ప్రజలకు ట్రంప్ పిలుపు

○అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్తంగా ఇరాన్‌పై దాడులు

○ధ్రువీకరించిన అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్



**వాషింగ్టన్:** అమెరికా–ఇజ్రాయెల్ సంయుక్తంగా ఇరాన్‌పై చేపట్టిన దాడులను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ధ్రువీకరించారు. ఎన్ని హెచ్చరికలు చేసినా అణుకేంద్రాల పునర్నిర్మాణం, క్షిపణులను అభివృద్ధి చేస్తుండటంతో ఇరాన్‌పై భారీ సైనిక చర్య చేపట్టామని ప్రకటించారు. ఇరాన్ ప్రజలకు బహిరంగంగా తొలిసారి కీలక సందేశం ఇచ్చారు. దశాబ్దాలుగా అణచివేతకు గురవుతున్న ఇరాన్ ప్రజలకు ఇది విమక్తి కల్పించే సందర్భమని అన్నారు.'ఇరాన్ ప్రజలకు విముక్తి కలిగించే సందర్భం వచ్చింది. తరతరాలకు మీకు లభించే ఏకైక గొప్ప అవకాశం ఇదే కావచ్చు. అమెరికా పూర్తి సైనిక శక్తితో అండగా నిలుస్తుంది. మేము పని పూర్తి చేసే సమయానికి మీ ప్రభుత్వాన్ని మీరు స్వాధీనం చేసుకోవాలి' అని ఇరాన్ ప్రజలకు ట్రంప్ పిలుపునిచ్చారు. ఇరాన్ భద్రతా దళాలను ఉద్దేశించి మాట్లాడుతూ, తక్షణమే వారు ఆయుధాలు విడిచిపెట్టాలని, అలా చేస్తే వారికి రక్షణ కల్పిస్తామని, తిరగబడితే మరణం తప్పదని హెచ్చరించారు. ఈ చారిత్రక ఘట్టంలో ఇరాన్ ప్రజలకు అమెరికా పూర్తి సైనిక శక్తితో అండగా ఉంటుందన్నారు. గతంలో ఏ అమెరికా అధ్యక్షుడు ఈ తరహాలో స్పందించేందుకు ముందుకు రాలేదన్నారు.కాగా, 'అపరేషన్ షీల్డ్ ఆఫ్ జూడా' పేరుతో ఇరాన్‌పై ఇజ్రాయెల్ శనివారంనాడు క్షిపణి దాడులు జరిగింది. ఈ దాడులలో రాజధాని నగరమైన టెహ్రాన్‌లో పలు ప్రాంతాలు దద్దరిల్లాయి. ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా ఖమేనే కార్యాలయం సమీపంలో దాడులు జరగడంతో కలకలం రేగింది. ఇరాన్ ప్రతిదాడికి దిగొచ్చంటూ ఇజ్రాయెల్ తన పౌరులను హెచ్చరించింది. ముందస్తుగా ఇరాన్, ఇజ్రాయెల్‌లు తమ గగనతలాలను మూసివేశాయి.

### ఇరాన్‌లోని ఇండియన్ ఎంబసీ కీలక సూచనలు

మరోవైపు, ఇరాన్‌లోని భారతీయ పౌరులకు అక్కడి ఇండియన్ ఎంబసీ కీలక సూచనలు చేసింది. అప్రమత్తంగా ఉండాలని, అనవసర ప్రయాణాలు పెట్టుకోవద్దని, ఇళల్లోనే ఉండాలని సూచించింది. అధికారుల సూచనలను తూచా తప్పకుండా పాటించాలని కోరింది.

తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యా కమిషన్ రిపోర్టును చెత్తబుట్టలో వేయాలని ఎద్దేవా చేశారు. విద్యారంగ అభ్యున్నతి కోసం సిఫారసులేవి? అని ప్రశ్నించారు. టీచర్ల జీతాలను తగ్గించాలని చెప్పడం సిగ్గుచేటని అన్నారు. విద్యావేత్తలులేని విద్యాకమిషన్ ఇదని విమర్శించారు.

# విద్యా కమిషన్ రిపోర్టును చెత్తబుట్టలో వేయాలి

●విద్యారంగ అభ్యున్నతి కోసం సిఫారసులేవి?

●టీచర్ల జీతాలను తగ్గించాలని చెప్పడం సిగ్గుచేటు

●విద్యావేత్తలు లేని విద్యా కమిషన్ ఇది

●చాక్ పీసులకు పైసల్లేక, స్కావెంజర్లు లేక స్కూళ్లు అల్లాడుతుంటే పరిష్కార మార్గాలు చూపరా..?

●కనీస ఉత్తీర్ణత మార్కులను 35 నుంచి 45కు పెంచడం దుర్మార్గం

●ఇళ్ల కూల్చివేతలో రేవంత్‌రెడ్డికి గిన్నిస్ రికార్డు ఖాయం

●మావోయిస్టుల విషయంలో రేవంత్‌రెడ్డిది ద్వంద్వ వైఖరి

●కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆగ్రహం



హైదరాబాద్, ఫిబ్రవరి 28 : తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యా కమిషన్ రిపోర్టును చెత్తబుట్టలో వేయాలని ఎద్దేవా చేశారు. విద్యారంగ అభ్యున్నతి కోసం సిఫారసులేవి? అని ప్రశ్నించారు. టీచర్ల జీతాలను తగ్గించాలని చెప్పడం సిగ్గుచేటని అన్నారు. విద్యావేత్తలు లేని విద్యా కమిషన్ ఇదని విమర్శించారు. శనివారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో బండి సంజయ్ మాట్లాడారు. అర్బన్ నక్సలైట్ ఆధ్వర్యంలో వేసిన కమిషన్‌కు విలువేముంది..? అని నిలదీశారు. విద్యాశాఖకు మంత్రి లేరనే విషయాన్ని కూడా గుర్తించని కమిషన్ ఎందుకు? అని బండి సంజయ్ ప్రశ్నల వర్షం కురిపించారు. చాక్ పీసులకు పైసల్లేక, స్కావెంజర్లు లేక స్కూళ్లు అల్లాడుతుంటే పరిష్కార మార్గాలు చూపరా..? అని ఫైర్ అయ్యారు. కనీస ఉత్తీర్ణత మార్కులను 35 నుంచి 45కు పెంచడం దుర్మార్గమని అన్నారు. పేద విద్యార్థులు స్కూల్ స్థాయిలోనే ఫెయిలై ఉన్నత విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. విద్యావేత్తలు, ఉపాధ్యాయ సంఘాలతో, విద్యార్థుల తల్లిదండ్రుల అభిప్రాయాలను తీసుకోకుండా రూపొందించిన ఏకపక్ష నివేదిక ఇదని ధ్వజమెత్తారు. పాధ్యాయులను విద్యా కమిషన్ అవమానించిందని బండి సంజయ్ మండిపడ్డారు. స్థానిక పరిస్థితులను పట్టించుకోకుండా విదేశాల్లో తిరిగి నివేదిక ఇస్తే ఒరిగేదేముంది..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ఉపాధ్యాయులారా...మీకు అండగా బీజేపీ ఉంటుందని భరోసా కల్పించారు. ఇళ్ల కూల్చివేతలో రేవంత్‌రెడ్డికి గిన్నిస్ రికార్డు ఖాయమని ఎద్దేవా చేశారు. మావోయిస్టుల విషయంలో రేవంత్‌రెడ్డిది ద్వంద్వ వైఖరి అని ఆగ్రహించారు. అర్బన్ నక్సలైట్లను కమిటీల్లో వేస్తారని... లొంగిపోయిన మాజీలను ప్రోత్సహిస్తున్నారని బండి సంజయ్ దుయ్యబట్టారు.

# మనుషులంతా సమానమే



**వాస్తవం : జగదేవపూర్**

జగదేవపూర్ మండలంలోని చాట్లపల్లి గ్రామంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఫాహెద్ అధ్యక్షతన పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి హెడ్ కానిస్టేబుల్ జనార్దన్, మాదిగ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర కార్యదర్శి మరాఠీ కృష్ణమూర్తి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఫాహెద్, మరాఠీ కృష్ణమూర్తి మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రకారం ప్రతి పౌరుడికి సమాన హక్కులు ఉన్నాయని తెలిపారు. ఎస్సీ, ఎస్టీలను చిన్న చూపు చూడటం, కుల వివక్షత ప్రదర్శించడం చట్ట విరుద్ధమని హెచ్చరించారు. గ్రామంలో ఉన్న ప్రతి వ్యక్తి సమాన హక్కులతో జీవించాలని వారు కోరారు. ఎస్సీ, ఎస్టీలపై వివక్ష చూపినట్లయితే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం కేసులు నమోదు అవుతాయని తెలిపారు. భారత రాజ్యాంగం స్పష్టంగా అందరూ సమానమేనని పేర్కొంటుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పరిపాలన అధికారి బాలింగం, పంచాయతీ కార్యదర్శి సాయిబాబా, కానిస్టేబుళ్లు లింగం, బాలకృష్ణ, గ్రామ పెద్దలు బరిగే చంద్ర య్య, రామయ్య, దాస రి బాలయ్య, భీరయ్య, కనకయ్య, పర్వతాలు, పోచయ్య, కారోబార్ రామచంద్రం పాల్గొన్నారు.



# పేదలకు నీడ కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

●ఇందిరమ్మ ఇల్లు ప్రొసీడింగ్ కాపీ అందజేత
●సర్పంచ్ పత్తి నర్సింలు యాదవ్

**మార్కుక్ : వాస్తవం :**



ఇల్లు లేని పేద ప్రజలకు ఇల్లు నిర్మించి ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమని దామరకుంట సర్పంచ్ పత్తి నర్సింలు యాదవ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని దామరకుంట గ్రామంలో బక్కల చిన్న లక్ష్మి కి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇల్లు పథకం కింద మంజూరైన ఇల్లు ప్రొసీడింగ్ కాపీని అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పత్తి నర్సింలు యాదవ్ మాట్లాడుతూ పేదలకు గూడు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దేవి విజయ రమేష్, వార్డ్ సభ్యులు రాజాబోయిన రమేష్, బక్కల ప్రభు, వనం శ్రీశైలం యాదవ్, పత్తి భూలక్ష్మి, మండల సేవా దళ్ అధ్యక్షులు వనం ఆంజనేయులు యాదవ్, నాయకులు మాదరి బాలరాజు, నక్క రమేష్, న్యాలాపల్లి పరమేష్, న్యాలాపల్లి వెంకటేష్, బాలచందర్, ఆకుల బాలరాజ్, లింగ అఖిల్, తిప్పర బోయిన బాల్ నర్సయ్య, బక్కల అంజయ్య, బచ్చన్న బాబు పాల్గొన్నారు.

# కాటారంలో ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవం

**వాస్తవం : కాటారం**



జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని పురస్కరించుకుని కాటారం గిరిజన గురుకుల బాలుర కళాశాల మరియు కేజీబీవీ పాఠశాలలో సైన్స్ డే కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. గిరిజన గురుకుల కళాశాలలో ప్రిన్సిపాల్ ఆసనాడ మాధవి ఆధ్వర్యంలో సర్ సి.వి. రామన్‌కు నివాళులర్పిస్తూ సైన్స్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. విద్యార్థులు రూపొందించిన వివిధ శాస్త్రీయ ప్రయోగాలు ప్రదర్శించగా, చంద్రయాన్–3 నమూనా ప్రత్యేక ఆకర్షణగా నిలిచి అందరినీ ఆకట్టుకుంది. కార్యక్రమాన్ని నిర్వహించిన సైన్స్ ఉపాధ్యాయులను ప్రిన్సిపాల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎం. వెంకటయ్య, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ డి. బలరాములు, డిప్యూటీ వార్డెన్ రాజబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అదేవిధంగా కేజీబీవీ కాటారం పాఠశాలలో ప్రిన్సిపాల్ చల్ల సునీత సర్ సి.వి. రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విద్యార్థినులు రూపొందించిన సేఫ్టీ బ్రేస్‌లెట్, రక్తప్రసరణ వ్యవస్థ మోడళ్లతో పాటు పలు సైన్స్ ప్రాజెక్టులను ప్రదర్శించారు. సైన్స్ క్విజ్, డ్రాయింగ్, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థినీలు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని ఉపాధ్యాయులు సూచించారు.

# కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**వాస్తవం :ముప్కాల్:**



స్థానిక కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని సైన్స్ ఎగ్జిబిషన్‌ను అత్యంత వైభవంగా నిర్వహించారు. సర్ సి.వి. రామన్ కనుగొన్న 'రామన్ ఎఫెక్ట్' జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. విద్యార్థులు సొంతంగా తయారు చేసిన వివిధ రకాల సైన్స్ ప్రాజెక్టులు మరియు మోడల్స్‌ను ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించి సందర్శకులను మంత్రముగ్ధులను చేశారు. ప్రాజెక్టుల నాణ్యత మరియు విద్యార్థుల వివరణ ఆధారంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విజేతలకు పాఠశాల యాజమాన్యం బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సైన్స్ పట్ల విద్యార్థులు ఆసక్తిని పెంచుకోవాలని, నిత్యజీవి తంలో విజ్ఞాన శాస్త్ర ప్రాముఖ్యతను మా పాఠశాల లో ఉపాధ్యాయ బృందం విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధిస్తున్నారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కోట ప్రవీణ్, వైస్ ప్రిన్సిపాల్ చావన్ రాజేందర్, డైరెక్టర్లు నరసయ్య మరియు రాజేందర్ అధ్యాపక బృందం, వి ద్యార్థిని విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జలాల్పూర్‌లో రెండవ గ్రామసభ

**కొల్చారం : వాస్తవం**



నర్సాపూర్ నియోజకవర్గం కొల్చారం మండలం నాయిని జలాల్పూర్ గ్రామంలో రెండవ గ్రామసభ గ్రామ సర్పంచ్ లంబాడి దేవ్ సింగ్ ఉపసర్పంచ్ వెంకట నరసింహులు పంచాయతీ కార్యదర్శి మౌనిక ఆధ్వర్యంలో కొనసాగించారు. ఉప సర్పంచ్ వెంకట నరసింహులు మాట్లాడుతూ గ్రామ సమస్యలు పరిష్కరించడానికి పాలకవర్గం అన్ని విధాలుగా ప్రజల మధ్యలో గ్రామ సభ ఏర్పాటు చేసి ప్రజల దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిపిఓ పద్మ ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ ఫీల్డ్ అసిస్టెంట్ నాయిని సత్యనారాయణ అంగన్వాడి టీచర్లు రమాదేవి ధనమ్మ ఆశ వర్కర్ నవనీత సి ఎ సమంత మాజీ ఉపసర్పంచ్ పందరి మండల నాయకులు చిన్న రాయన్న లక్ష్మయ్య దగ్గు మల్లేశం పెద్ద సంజీవులు నాయిని శేషగిరి ఎస్ రాజు కిష్టయ్య మరియు వార్డ్ మెంబర్లు గంగ స్వామి దగ్గు దుర్గయ్య ప్రసాద్ మధులత సంతోష అనసూయ రమేష్ పాల్గొన్నారు.

# శాస్త్రీయ దృక్పథంతో ముందుకు సాగాలి



**మార్కుక్ : వాస్తవం :**

విద్యార్థులు సైన్స్‌పై పట్టు సాధించి, సృజనాత్మకతతో పాటు ప్రశ్నించే స్వభావాన్ని పెంపొందించుకోవాలని పాములపర్తి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. నర్సింలు అన్నారు. శనివారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా 'సైన్స్ మ్యాజిక్' ప్రదర్శన నిర్వహించి మట్టిలో మంటలు రగల్చడం, అరచేతిలో మంటలు వెలిగించడం వంటి వినూత్న ప్రయోగాలతో విద్యార్థులను ఆకట్టుకున్నారు. శాస్త్రీయ ఆలోచన, పరిశీలన, ఆచరణాత్మక విద్యాభ్యాసం ద్వారా జ్ఞానం పెంపొందుతుందని తెలిపారు. విద్యార్థులు రూపొందించిన సైన్స్ మోడళ్లను ప్రదర్శించగా, ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, సుచిత పాల్గొన్నారు.

## పౌర హక్కులకు భంగం కలిగిస్తే చర్యలు



**మార్కుక్:వాస్తవం :**

పౌరుల హక్కులకు భంగం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ గాడిపల్లి శ్రీధర్, హెడ్ కానిస్టేబుల్ తిరుపతి హెచ్చరించారు. శనివారం మండలంలోని అంగడి కిష్టాపూర్ గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్‌లో పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కాసుల కొండల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. అంటరానితనాన్ని నిరసిస్తూ, అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కట్టుబడి పనిచేయాలని సూచించారు. కులవివక్షకు తావులేకుండా సమాజంలో సౌభ్రాతృత్వం నెలకొల్పాలని పిలుపునిచ్చారు. ప్రతి వ్యక్తి హక్కులను గౌరవించడం ద్వారా సమాజంలో సమానత్వం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాపోలు సుదర్శన్ గౌడ్, మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్, వార్డు సభ్యులు రాపోలు రాముగౌడ్, వెంకటేష్, శ్రీనివాస్, గ్రామస్థులు పాల్గొన్నారు.

జాతీయ మెరిట్ స్కాలర్షిప్ టెస్ట్‌కు

## లక్ష్మణ్ చందా విద్యార్థుల ఎంపిక




**వాస్తవం : లక్ష్మణ చందా**

నవంబర్ 2025లో జరిగిన నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ పరీక్షల్లో నిర్మల్ జిల్లా లక్ష్మణ చందా ఉన్నత పాఠశాల విద్యార్థులు శ్రీతన్, చందన ఎంపికయ్యారు. వీరికి ఈ పథకం ద్వారా ప్రతి సంవత్సరానికి 12 వేల రూపాయలు నాలుగు సంవత్సరాలు వరకు ఇవ్వడం జరుగుతుంది. నిర్మల్ జిల్లాలో 70 మంది ఎంపిక కాగా లక్ష్మంచందా నుండి ఇద్దరు విద్యార్థులు ఎంపిక కావడం పట్ల ఉపాధ్యాయులు మరియు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలను పరిశీలించిన కలెక్టర్

**విద్యార్థులకు తగిన ఏర్పాటు చేయాలి**

**వాస్తవం : మరిపెడ**



మహబూబాద్ జిల్లా వ్యాప్తంగా ఈ నెల 25 తేదీ నుండి ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షల సరళిని కలెక్టర్ స్నేహ శబరీష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాల లో పరీక్షలు జరుగుతున్న తీరును స్వయంగా, సీసీ కెమెరాల ద్వారా పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థిని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని, విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని, త్రాగునీరు అందించాలని సూచించారు, సీసీ కెమెరాల ద్వారా నిత్యం గమనిస్తూ ఉండాలన్నారు.జిల్లాలో (18) పరీక్ష కేంద్రాల ద్వారా మొదటి సంవత్సరం 4158, రెండవ సంవత్సరం 4129, మొత్తం 8287 విద్యార్థిని, విద్యార్థులు పరీక్షలకు హాజర వుతున్నారని,శనివారం (3822) మంది పరీక్షల కు హాజరు కాగా, (65) మంది గైజర య్యారు అని తెలిపారు.పరీక్షల నిర్వహణపై ప్రత్యేక అధికారుల పర్యవే క్షణ, సమావేశాలు నిర్వహించి పకడ్బందీగా ఏర్పాట్లు చేసామని, ప్రతీ కేంద్రానికి చీఫ్ సూపరిడెంట్స్, డిపార్ట్మెంట్ అధికారులు ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్స్, ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్ష జరిగే సమయాలలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించడం లో యంత్రాంగం పూర్తిస్థాయిలో ముందుకు సాగుతుందని ఆమె తెలిపారు,

# ఆకునూరి మురళి వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి

**బహుజన క్లాస్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎల్లమ్మల లక్ష్మణ్ గౌడ్**



**వాస్తవం: సిరిసిల్ల :** ఉపాధ్యాయుల ఆత్మగౌరాన్ని కించపరిచేలా ఉన్న ఆకునూరి మురళి వ్యాఖ్యలను తక్షణం ఉపసంహరించాలని బహుజన క్లాస్ టీచర్స్ అసోసియేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు ఎల్లమ్మల లక్ష్మణ్ గౌడ్ డిమాండ్ చేశారు.సిరిసిల్లలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఎల్లమ్మల లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ.... విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి ఉపాధ్యాయుల ఆత్మ గౌరవాన్ని కించపరిచే విధంగా ఉపాధ్యాయ వేతనాలు ఎక్కువగా ఉన్నాయని నివేదిక ఇచ్చారని,ఉపాధ్యాయ వేతనాలు తగ్గించాలని విద్యా కమిషన్ నివేదికలో తెలపడం ఉపాధ్యాయుల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉందని తెలి పారు. విద్యా కమిషన్ చైర్మన్ అత్యున్నా హంతో విద్యా ప్రమాణాల నాణ్యత పెంపు కోసం సలహాలు సూచనలు ఇవ్వాల్సిందిగా పోయి ఉపాధ్యాయుల వేతనాల నిర్ణయం కోసం ఉన్న పిఆర్ సి కమిషన్ కమిటీని కాదని, వేతనాలను తగ్గించాలని తెల్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ సమావేశంలో బహుజన క్లాస్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు విక్కుర్తి లక్ష్మీనారాయణ, రాష్ట్ర కార్యదర్శి బండారి మల్లేశం, జిల్లా అధ్యక్షులు పులి రామ్ గోపాల్ గౌడ్, జిల్లా కార్యదర్శి ఇటికాల సుధాకర్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు తాటికొండ కృష్ణ హరి, వనపర్తి మల్లేశం, శ్రీనివాస్, రాజు, రాజన్న,రాజేశం, దేవదాస్, తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కార్డు రిజిస్ట్రేషన్ ..హెల్త్ చెకప్

**లేబర్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ అర్హులే : నిర్వాహకులు చరణ్**



**చర్ల : వాస్తవం:** చర్ల మేజర్ గ్రామపంచాయతీ కార్యాల యం లో భవన నిర్మాణ ఇతర అసంఘటిత రంగ కార్మికులు సంపూర్ణ ఆరోగ్యవంతంగా ఉండేందుకు కార్మికుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కార్మిక శాఖ ఆధ్వర్యంలో లేబర్ కార్డు ఉన్న భవన నిర్మాణ రంగ కార్మికులకు ఫ్రీ మెడికల్ టెస్ట్ హెల్త్ కార్డు రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని శనివారం చర్ల మేజర్ పంచాయతీలో కార్యాలయంలో నిర్వహించారు. ఇందులో భాగంగా కామన్ సర్వీస్ సెంటర్ (సిఎస్సి) హెల్త్ కేర్ ఆధ్వర్యంలో హెల్త్ కార్డు కలిగిన నిర్మాణరంగ కార్మికులకు శిబిరాలు ఏర్పాటు చేసి 50 రకాల పరీక్షలు ఉచితంగా అందిస్తుంది లేబర్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకోవ చ్చుని వ్యాధులు నిర్ధారణ అయితే సంబంధిత ఆసుపత్రులకు సిఫార్సు చేస్తామని తెలిపారు. పదివేల వరకు ఖర్చు అయ్యే 50 రకాల టెస్టులను తెలంగాణ ప్రభుత్వం లేబర్ కార్డు కలిగిన వారికి ఉచితంగా అందిస్తుంది అందులో స్పెషల్ డ్రైవ్ చేపట్టి వైద్య శిబిరాలు ఏర్పాటు చేసింది. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ద్వారా జారీ చేయబడిన లేబర్ కార్డు ఉన్నవారికివారి కుటుంబ సభ్యులకు మాత్రమే ఉచిత ఆరోగ్య పరీక్షలువైద్య చికిత్స (హెల్త్ చెకప్) కార్డు రెన్యువల్ సదుపాయం అందుబాటులో ఉంది. సుమారు రూ.10,000 విలువైన 50 రకాల పరీక్షలు ఉచితంగా చేస్తారని ఈసీజీ బిపి ఊపిరితిత్తులు కంటిచూపు చెవి ముక్కు గొంతు రక్తం మూత్రం షుగర్ వంటి పరీక్షలు నిర్వహిస్తారని లేబర్ కార్డు రిజిస్ట్రేషన్ మరియు హెల్త్ చెకప్ క్యాంపుల కోసం మీ సమీపంలోని చర్ల మేజర్ గ్రామపంచాయతీ ఆఫీసులో సంప్రదించగలరని నిర్వాహకులు చరణ్ తెలిపారు.

# అదుపులేని కల్తీ కల్లు దందా

- **ప్రధాన రహదారి పక్కనే దర్జాగా కల్తీ కల్లు దందా**
- **ప్రాణాలు పోతున్న పట్టింపు లేని వైనం**
- **కల్లు కాదు కాలకూట విషం**
- **పేరుకే కిరాణా దుకాణం లోపల అంతా కల్తీ కల్లు దందా**

**వాస్తవం : కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా పిట్లం మండలం లోని బోల్లక్ పల్లి ప్రధాన రహదారి పక్కన గ్రామంలో దర్జాగా కల్తీ కల్లు దందా ఎన్నో ఏళ్లుగా కొనసాగు తోంది. పేరుకే కిరాణా దుకాణం లోపల జరిగేదంతా కల్తీ కల్లు దందానే. కిరాణా దుకాణంలో ఫ్రిజ్లో కల్తీ కళ్ళు నిల్వ చేస్తూ, దర్జాగా కల్తీ కల్లు దందా కొనసాగిస్తున్న సంబంధిత అధికారులు పట్టింపు లేనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. గతంలో ఇక్కడ కల్లు సేవించిన ఎందరో ప్రాణాలు కోల్పోయినా ఏ ఒక్కరు పట్టింపు లేనట్లుగా వ్యవహరించడం గమనార్హం. కిరాణా దుకాణం అడ్డుగా కారును పార్క్ చేసి దర్జాగా కల్తీకల్లు విక్రయిస్తున్నారు. ఎక్సైజ్ శాఖ అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారో అర్థం కావడంలేదని పలువురు అభిప్రాయపడుతున్నారు. పేద మధ్యతరగతి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ, యువతను సైతం వ్యసనాలకు బానిసలు చేస్తున్నారని తెలుస్తోంది. కల్తీ కళ్ళు వల్ల ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. తనిఖీల పేరుతో కలయాపన తప్ప బొల్లక్ పల్లిలో కొనసాగుతున్న కల్తీ కల్లు దందాపై చర్యలు తీసుకోకపోవడం వెనుక అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అక్రమ కల్తీ కల్లు దందాకు రాజకీయ అధికార అండ ఉందా అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. చిన్నారులకు సైతం దర్జాగా కల్లు ప్యాకెట్లను విక్రయించడం పట్ల సంబంధిత విక్రయదారులపై పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న కల్తీకల్లు దందాపై కఠిన చర్యలు తీసుకోకపోవడంతో పాటు బాధ్యులపై కేసు నమోదు చేసి



లైసెన్సులు వెంటనే రద్దు చేయాలని స్థానికులు సంబంధిత అధికారుల ను కోరుతున్నారు. గీసేది గోరంత కల్తీ చేసేది కొండంత దీంతో సామాన్యుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. కల్తీ కల్లుతో పాటు అందులో ప్రమాదకరమైన రసాయనాలు కలుపుతుండడంతో చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన వారు గొల్లపల్లికి కళ్ళు సేవించడాని కి దారి కడుతూ ఇక్కడికి వచ్చి తమ ఆరోగ్యాలను పాడు చేసుకుంటున్నారని, ఇప్పటికే ఎందరో బోల్లక్ పల్లి కల్తీకల్లు సేవించి ప్రాణాలు కోల్పోయారని తెలుస్తుంది. ప్రధాన రహదారి పక్కన ఎలాంటి సమయ పాలన లేకుండా ఉదయం నుంచి రాత్రి వరకు దర్జాగాకల్తీ కల్లు దందా కొనసాగుతున్న సంబంధిత అధికారులకు కనిపించడం లేదా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు పూర్తిస్థాయిలో గ్రామంలో విచారణ చేపట్టి, కల్తీ కల్లు దందా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకొని వారిపై కేసులు నమోదు చేయడం తో పాటు లైసెన్సులను వెంటనే రద్దు చేయాలని సామాన్యుల ప్రాణాలను కాపాడాలని కోరుతున్నారు.



బాలుడికి కల్లు విక్రయిస్తున్న దృశ్యం

## హెచ్చరించినా మారడం లేదు..

**ఎక్సైజ్ సీఐ సత్యనారాయణ వివరణ**

బొల్లక్పల్లిలో కొనసాగుతున్న కల్తీ కల్లు దందాపై ఎక్సైజ్ సీఐ సత్యనారాయణ వివరణ కోరగా, గతంలో పలుమార్లు హెచ్చరించినా తన తీరు మార్చుకోవడం లేదని అన్నారు. రోడ్డు పక్కనే కొనసాగుతుందని, గ్రామం లో నిర్వహించాలని తెలిపామని అన్నారు.

వాస్తవం



# శ్రీ చైతన్య పాఠశాలలో అలరించిన సైన్స్ టెక్నో

**హాజరై విద్యార్థులను అభినందించిన ఎంఈఓ నాగేశ్వరరావు**

**వాస్తవం : బాన్సువాడ**



బాన్సువాడ పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో శనివారం నిర్వహించిన సైన్స్ టెక్నో అందర్ని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏం ఈఓ నాగేశ్వర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు తమ తమ నైపుణ్యాలను ప్రదర్శించి తయారుచేసిన ప్రాజెక్టులు పరికరాలు ఎంతో చూడ ముచ్చటగా ఉన్నాయని విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభ సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని మండల విద్యాధికారి నాగేశ్వరరావు అన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన వివిధ రకాల సైన్స్ ఫెయిర్ పరికరాలు ప్రాజెక్టులు హర్షణీయం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నేటి బాలలే రేపటి రోజుల్లో దేశానికి కాబోయే భవిష్యత్తు అని వారిలో ఉన్న ప్రతిభను వెలికి తీయాలని తల్లిదండ్రులు కూడా ప్రోత్సహించాలని సూచించారు. ఉపాధ్యాయులు సైతం విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దాలని వారికి మంచి భవిష్యత్తు కల్పించేందుకు దోహదపడాలన్నారు. విద్యార్థులు సైతం ఉత్సాహంగా పాల్గొనడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య స్కూల్ చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం మహిపాల్ రెడ్డి, రాష్ట్ర సమన్వయ కర్త జయరాజ్, ప్రిన్సిపాల్ అశ్విని, హారిక, సంతోష్, సాయి ప్రసాద్, మౌనిక, ప్రణీత, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ముగిసిన సర్పంచుల శిక్షణ శిబిరం



**వాస్తవం -ముప్కాల్ :** నూతనంగా ఎన్నికైన సర్పంచులకు రాష్ట్ర వ్యాప్తంగా శిక్షణ తరగతులు నిర్వహించగా శనివారం రోజుతో ముగిసాయి. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఇట్టి శిక్షణ కార్యక్రమం కొనసాగించారు. శిక్షణ కార్యక్రమంలో మండలం నుంచి ఆయా గ్రామాల సర్పంచులు ఇట్టి కార్యక్రమంకు హాజరయ్యారు. హాజరై శిక్షణ పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్స్ లను సబ్ కలెక్టర్, డీపీవో చేతుల మీదుగా అందజేశారు. సర్టిఫికెట్స్ లను అందుకున్న వారిలో ఏట్టెం మహేష్, దాసరి గంగాధర్, బర్మంటా గంగాధర్, బర్కం గంగాధర్, బొమ్మెన లావణ్య, కొమ్ముల సాయవ్వ, నిమ్మల రాజమణి తదితరులు ఉన్నారు. జిల్లా కేంద్రంలోని న్యాక్ అకాడమీలో శిక్షణ తరగతులు కొనసాగాయి.

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం వేడుకలు

**వాస్తవం: చందుర్తి :** చందుర్తి మండల కేంద్రంతో పాటు మండలంలోని గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. సైన్స్ డే సందర్భంగా ఎగ్స్ బిట్స్ ప్రదర్శన, క్విజ్ పోటీలు, ఉపన్యాస పోటీలు, ఎస్సే రైటింగ్, డ్రాయింగ్ కాంపిటీషన్ నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రదానం చేశారు. సైన్స్ ప్రత్యేకతపై విద్యార్థులకు క్షుణ్ణంగా పరిశీలించారు. సైన్స్ పరికరాలను విద్యార్థులు తయారుచేసి ప్రదర్శించగా ఆకట్టుకున్నాయి. మండలం కేంద్రంలోని పీఎం శ్రీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, సనుగుల, నర్సింగాపూర్, మరిగడ్డ, ఎన్గల్, తదితర గ్రామాల్లో జాతీయ సైన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# సైన్స్ ఫెయిర్‌లతో విద్యార్థులకు ఉపయోగం



**వాస్తవం : జగదేవపూర్**

సైన్స్ ఫెయిర్‌లతో విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభ వెలుగులోకి వస్తుందని గ్రామ సర్పంచ్ రజిత అన్నారు. సైన్స్ దినోత్సవం సందర్భంగా జగదేవ్ పూర్ మండలం తిగుల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు స్వయంగా తయారు చేసిన వివిధ రకాల పరికరాలను వాటి గురించి విద్యార్థులు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు తరగతి గదిలో ఉండే శాస్త్రవేత్తలు ఎదిగే స్థాయికి ఎదగాలని సూచించారు. క్రమశిక్షణతో కూడిన విద్యను అవలంబించినప్పుడే విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవడం ఖాయమన్నారు. సైన్స్ ఫెయిర్లతో విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభ వెలుగులోకి వస్తుందని వివరించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# స్పష్టమైన చూపు .. సురక్షిత డ్రైవింగ్‌కు కీలకం

**జాగ్రత్తలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చు**

**జిల్లా ఎస్పీ మహేష్ బిగితే**

**వాస్తవం : వేములవాడ**



స్పష్టమైన దృష్టి, నియంత్రిత వేగం, ట్రాఫిక్ నిబంధనల పాటింపు ద్వారా ప్రమాదాలను గణనీయంగా నివారించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవచ్చని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ తెలిపారు. వేములవాడ పోలీసుల ఆధ్వర్యంలో కాత్యాయని, ఎల్ వి ప్రసాద్ హాస్పిటల్స్, లయన్స్ క్లబ్ ఆఫ్ వేములవాడ, మాతృశ్రీ , శ్రీ వర్ష కంటి హాస్పిటల్స్‌ల సహకారంతో డ్రైవర్లకు వేములవాడలోని శ్రీనివాస ఫంక్షన్ హాల్‌లో శనివారం ఉచిత కంటి వైద్య శిబిరాలను ప్రారంభించి, పరీక్షల అనంతరం అవసరమైన వారికి జిల్లా ఎస్పీ మహేష్ బి గితే కంటి అద్దాలు అందజేశారు. ఈసందర్భంగా ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ...రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరైవ్-అలైవ్ కార్యక్రమంలో భాగంగా వేములవాడ పట్టణాల్లో డ్రైవర్ లకు ఉచిత కంటి వైద్య పరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేశామని, రోడ్డు ప్రమాదాల నివారణలో డ్రైవర్‌ల పాత్ర కీలకమన్నారు. వయస్సు పెరిగే కొద్ది కంటి చూపు మందగించడం సహజమని, ముఖ్యంగా ప్రజలను తరలించే ప్యాసింజర్ వాహనాలకు చెందిన డ్రైవర్లు తమ కంటి చూపుపై మరింత శ్రద్ధ వహించాలని, పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు వాహనాల్లో ప్రయాణించే ప్రయాణికులను వారి గమ్యస్థాలను క్షేమంగా చేరవేయాల్సిన బాధ్యత డ్రైవర్‌లపై ఉందన్నారు. సందర్భంగా కాత్యాయని, ఎల్ వి ప్రసాద్ హాస్పిటల్స్, లయన్స్ క్లబ్ ఆఫ్ వేములవాడ, మాతృ శ్రీ హాస్పిటల్, శ్రీ వర్ష కంటి హాస్పిటల్స్ వేములవాడకి జిల్లా ఎస్పీ మహేష్ బి గితే కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి, సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్రచారి, సిఐ లు కృష్ణ, వీరప్రసాద్, ఎస్ఐలు, డాక్టర్ చికోటి సంతోష్, లయన్స్ క్లబ్ సిబ్బంది, డ్రైవర్‌లు పాల్గొన్నారు.



# రైతు భరోసాను తక్షణం అందించాలి

**డిప్యూటీ తహశీల్దార్‌కి వినతి**



**వాస్తవం : చందుర్తి**

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతులకు ఆసరాగా అందించే భరోసా నిధులను తక్షణం అందించాలని కోరుతూ రైతు సంక్షేమ సంఘం చందుర్తి మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం డిప్యూటీ తహశీల్దార్ శ్రీలతకి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా చందుర్తి మాజీ ఎంపీపీ, రైతు సంక్షేమ సంఘం చందుర్తి మండల శాఖ అధ్యక్షులు చిలుక పెంట య్య మాట్లాడుతూ.....రైతులకు రైతు భరోసా వెంటనే విడుదల చేసి రైతులనుఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంక్షేమ సంఘం ప్రతినిధులు మర్రి రాజు, మోత్కుపల్లి దేవయ్య, మర్రి చిన్నరాజు, నలుమాసు రవీందర్ రెడ్డి, పోతరాజు తిరుపతి, బొల్లు వెంకటి, లింగంపల్లి అంజయ్య, మరి రాములు, మర్రి మల్లయ్య, లింగంపల్లి అంజి, తిప్పని నర్సయ్య, ఎండి సమీర్, కొమ్ము రమేష్ పాల్గొన్నారు.

# మహిళల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యే సామేలు

**వాస్తవం : అడ్డగూడూరు :**



గ్రామల్లో ఉన్న మహిళా సంఘాలు మరింతగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని మహిళల అభివృద్దే ప్రభుత్వం లక్ష్యమని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు. శనివారం మండల పరిధిలోని రేపాక డి , ఆజింపేట, వెల్దేవి లక్ష్మీదేవికాల్వ, ధర్మారం గ్రామాలలో ఉపాధి హామీ పథకంలో భాగంగా 10 లక్షలు నిధులతో ప్రభుత్వం మహిళా సమైక్య భవన నిర్మాణాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాలలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో ఉన్న అన్ని గ్రామపంచాయతీలో నూతన సమైక్య భవన నిర్మాణాలకు నిధులు మంజూరు కావడం జరిగిందని తెలిపారు. వాటి పనులను కూడా త్వరలో ప్రారంభించి మహిళలకు అన్ని విధాలుగా బ్యాంకు రుణాలు పావలా వడ్డీలతో రుణాలు మంజూరు చేసి వారి అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. గ్రామాల్లోని డ్రైనేజీలు, సిసి రోడ్లు గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మోత్కూర్ మార్కెట్ కమిటి వైస్ ఛైర్మన్ లింగాల నర్సిరెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నిమ్మనగోటి జోజి, పిఏసిఎస్ మాజీ ఛైర్మన్ నిరంజన్ రెడ్డి, జిల్లా నాయకులు రొద్ద మల్లేష్, ఎంపీడీఓ శంకరయ్య, పంచాయతీ రాజ్ ఏఈ మల్లేష్, ఎపిఎం కళావతి, వివిధ గ్రామాల సర్పంచులు ముక్కాముల శ్రీకాంత్, కన్నెబోయిన లిం గస్వామి, రాచకొండ రమేష్, వల్లంభట్ల రమాదేవి పూర్ణచందర్ రావు, మేకల మేరీఆనంద్, చెడె అంబేద్కర్, ఉపసర్పంచ్‌లు కంబాల వీరయ్య, పోగుల మహేష్, రొద్ద ఎల్లమ్మ, కత్తుల నరేష్, సీని యర్ నాయకులు రవీందర్ రావు, బొమ్మగాని లక్ష్మయ్య, గంగరాజు, నను బోతు సమ్మయ్య, మంటిపల్లి గంగయ్య, పరుశరాములు, సీసీలు ప్రసాద్, యాదయ్య, విఓఎలు జ్యోతి, లక్ష్మీకాంత, వసంత, ఆశ వర్కర్లు, మహిళా సంఘం సభ్యులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# బిట్స్‌లో ఘనంగా సైన్స్ డే



**వాస్తవం : భూపాలపల్లి**

భూపాలపల్లి పట్టణంలోని బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ నందు నేషనల్ సైన్స్ డే ని పురస్కరించుకొని పాఠశాలలో విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్ట్స్ మరియు వివిధ సైన్స్ కి సంబందించిన ప్రాజెక్ట్స్ ని ఎగ్జిబిషన్స్ తరహాలో ఘ నంగా నిర్వహించారు. ఈ వేడుకలకు బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఏ .రాజేంద్ర ప్రసాద్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి వేడుకలలో పాల్గొన్నారు. స్థానిక ప్రిన్సిపాల్ ఎం. శ్రీనివాస చారి ఆధ్వర్యంలో సీవీ రామన్ చిత్రపటానికి పూలమాల సమర్పించి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి వాలీబాల్‌కి ఎంపికైన మల్యాల యువకుడు

**వాస్తవం : చందుర్తి**




చందుర్తి మండలం మల్యాల గ్రామానికి చెందిన సర్దని రాజే శం -పద్మ కుమారుడు వేణు రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ లో నాలుగు రోజులపాటు నిర్వహించిన రాష్ట్రస్థాయి వాలీబాల్ క్రీడోత్సవాలకు పాల్గొని మెరుగైన ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి వాలీబాల్ క్రీడోత్సవాలకు ఎంపికయ్యారు. సర్దని వేణు ప్రస్తుతం కరీంనగర్ జిల్లాలోని ఎస్ ఆర్ ఆర్ డిగ్రీ కాలేజ్‌లో బికాం ద్వితీయ సంవత్సరం చదువు తున్నాడు. జాతీయ స్థాయిలో వాలీబాల్‌కు ఎంపికైనందుకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసి అతనిని అభినందించారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎంపీ డాక్టర్ కడియం కావ్య

**వాస్తవం : ధర్మసాగర్**



ధర్మసాగర్ మండలం ముప్పారం గ్రామంలోని బీసీ కాలనీలో ప్రాథమిక పాఠశాల కంపౌండ్ వాల్ నిర్మాణానికి, ఎస్సీ కాలనీలో మహిళా భవనం నిర్మాణ పనులకు శనివారం వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య శంకుస్థాపన చేసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ,గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు. విద్యార్థులకు మెరుగైన విద్యావాతావరణం కల్పించడం, మహిళలకు అవసరమైన సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావడమే ఈ నిర్మాణాల ప్రధాన లక్ష్యమని ఎంపీ డాక్టర్ కడియం కావ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముప్పారం గ్రామ సర్పంచ్ గుంటిపల్లి రేణుక -వెంకట్, ఉప సర్పంచ్ కుమారస్వామి,వార్డు సభ్యులు,మాజీ సర్పంచులు గొల్లపల్లి వెంకటరాజ్యం, గోనెల రాజన్న,మాజీ ఎంపిటిసిలు కందుకూరి ప్రసాద్ పెద్ద శ్రీనివాస్, మహేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామ పెద్దలు,అధికారులు, పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మల్యాలలో నేటి నుండి శ్రీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు



**వాస్తవం : చందుర్తి**

చందుర్తి మండలం మల్యాల గ్రామంలో వెలిసిన శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ద్వితీయ బ్రహ్మోత్సవాలు నేటి నుంచి నాలుగు రోజులు పాటు నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు కందాలై వెంకట రమణాచార్యులు తెలిపారు. ఈ సందర్భంగా వెంకట రమణాచార్యులు మాట్లాడుతూ ఆదివారం సాయంత్రం అంకురారో పణం, మార్చి 2న ధ్వజారోహణం, యాగశాల ప్రవేశం, అగ్ని ప్రతిష్ట, సంతానం లేని వారికి గరుడ తీర్థ ప్రసాదాలు సాయంత్రం శ్రీ విష్ణు సహస్రనామ పారాయణం, నిత్య హోమం, గరుడ వాహనం, లఘు పూర్ణాహుతి, మార్చి 3న, నిత్య హోమం, కల్యాణ మహోత్సవం, రథోత్సవం, మార్చి 4న చక్రస్నానం అనంతరం సాయంత్రం ధ్వజారోహణం, సప్త ప్రదక్షిణం, ఏకాంత సేవ వంటి కార్యక్రమాలు ఉంటాయని ఇట్టి మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.



# 'షి' రైజ్ ఎగ్జిబిషన్ సేల్ ప్రారంభోత్సవం

**పాల్గొన్న కొత్త కిషోర్ గౌడ్, సింగిరెడ్డి పద్మా రెడ్డి**

**శ్రీ తిరుమల పద్మావతి గార్డెన్లో రెండు రోజులపాటు ఎగ్జిబిషన్ సేల్**

**మేడిపల్లి : వాస్తవం :** మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని శ్రీ తిరుమల పద్మావతి గార్డెన్‌లో "షి" రైజ్ సీజన్ 2 ఎగ్జిబిషన్ సేల్ ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి, మేడ్చల్ జిల్లా బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు సిస వెంకటేష్ గౌడ్, బుక్యా సుమన్, బి ఆర్ ఎస్ నాయకులు అరటికాయల భాస్కర్, పలువురు మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎగ్జిబిషన్ నిర్వాహకులు మాట్లాడుతూ ఫిబ్రవరి ఫిబ్రవరి 28, మార్చి01 తేదీలలో ఎగ్జిబిషన్ సేల్ కొనసాగుతుందని, మహిళలు, చిన్నారులకు, సకుటుంబ సమేతంగా అందరికీ నచ్చే, అందరూ మెచ్చే అధునాతన డిజైన్లలో అన్ని రకాల వస్త్రాలు, దుస్తులు, సాంప్రదాయ వంటకాలు, గృహ ఉపకరణాలు అన్ని సరసమైన ధరలలో ఒకేచోట లభిస్తాయని అవకాశాన్ని బోడుప్పల్, పీర్జాదిగూడ ప్రజలు వినియోగించుకోవాలని వారు కోరారు.

# ఎస్సై దశరథ్ ఉద్యోగ విరమణ అభినందన సభ

**- ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ నాయకులు వి.చంద్రారెడ్డి**



**వాస్తవం : సంగారెడ్డి జిల్లా ప్రతినిధి**

బొల్లారం డివిజన్ ఎస్సై దశరథ్ ఉద్యోగ విరమణ అభినందన సభను శనివారం ఘనంగా నిర్వహించారు. పట్టణ సీఐ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు వి.చంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పోలీస్ శాఖలో వివిధ హోదాలలో అంకిత భావంతో సేవలను అందించాలని ఎస్సై దశరథ్‌ని కొనియాడారు. ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పదన్నారు. ఆయన చేసిన సేవలు ఎప్పటికీ మరిచిపోలేని వన్నారు. ఉద్యోగ విర మణ తర్వాత కుటుంబ సభ్యులతో హాయిగా శేష జీవితాన్ని గడపాలని చంద్రారెడ్డి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా దశరథ్ దంపతులను నాయకులతో కలిసి చంద్రారెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దీననాద్ , తాహిర్ , మాజీ వవార్డ్ సభ్యుడు భాస్కర్ , కార్మిక నాయకులు లకన్ సింగ్ , నాగిరెడ్డి , సురేష్ ఆటో యూనియన్ నాయకులు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**వాస్తవం: కోనారావుపేట**

ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామంలో మహమ్మద్ అస్మా బేగంకి రూ. 1,20,000, శివంగాలపల్లి గ్రామంలో మద్రి లతకి రూ. 1,75, 000,నాగారం గ్రామంలో ఎక్కల్దేవి రమ్యకి రూ 1, 75,000 విలువైన చెక్కులను శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కేతిరెడ్డి జగన్ మోహన్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, వైస్ చైర్మన్ తాళ్లపెల్లి ప్రభాకర్, సింగిల్ విండో మాజీ చైర్మన్ బండ నర్సయ్య యాదవ్, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బుర్ర రవి, సర్పంచులు అంబటి చైతన్య, సింగం శ్రీహరి, అప్పాల నాగ భూషణం, ఉప సర్పంచ్ పుట్ట లావణ్య, లంబ రాజు, గ్రామ కమిటీ అధ్యక్షులు మోతె రామ్ రెడ్డి, మ్యాకల స్వామి, మాజీ సర్పంచులు శివంగల రాములు, సురేష్, వార్డు సభ్యులుసభ్యులు ధర్మయ్య, శ్రీనివాస్, సూర ప్రశాంత్, నాయకులు అంబటి శేఖర్, భాస్కర్ రావు, మోతె మైపాల్ రెడ్డి, దుర్గయ్య, కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మను మించిన దైవం లేదు

**- తల్లిదండ్రులను గౌరవించండి**

**- యువతకు సిద్ధేశ్వరానందగిరి పిలుపు**

**- లింగంపల్లికి చేరుకున్న పాదయాత్ర**

**వాస్తవం : సంగారెడ్డి జిల్లా ప్రతినిధి**



అమ్మకు మించిన దైవం లేదని, తల్లిదండ్రులను గౌరవించడం ప్రతి ఒక్కరి ప్రథమ కర్తవ్యమని మహామండలేశ్వర్ శ్రీ దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతి డాక్టర్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్ అన్నారు. యువత మంచి మార్గంలో నడుస్తూ పెద్దలు చూపిన దారిలో సాగాలన్నారు. కుటుంబ విలువలను కాపాడితే సమాజం సుభిక్షంగా ఉంటుందని సూచించారు.. సిద్దేశ్వరానందగిరి మహారాజ్ చేపట్టిన దత్తగిరి మహారాజ్ పాదయాత్ర పల్లకి సేవ (రథయాత్ర) శనివారం నారాయణఖేడ్ నుంచి అంతారం, రుద్రారం, పైడిపల్లి, పోచారం గ్రామాల మీదుగా లింగంపల్లికి చేరుకుంది. రుద్రారం, పైడిపల్లి, పోచారం గ్రామస్తులు పాదయాత్ర పల్లకి సేవ భక్తులకు బ్రహ్మరథం పట్టారు. మహిళా భక్తులు మంగళహారతులు, నిండు కలశాలతో ఘనంగా స్వాగతం పలికారు. పోచారంలో విరామం తీసుకున్న భక్తబృందానికి గ్రామస్తులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్దేశ్వరానందగిరి మహారాజ్ ప్రవచనామృతం అందించారు. తల్లి, తండ్రి, గురువు, దైవం అంటారని, అయితే దైవం కన్నా ముందే అమ్మకు అత్యున్నత స్థానం మన సంప్రదాయం ఇచ్చిందన్నారు. “మాతృదేవో భవ” అని అమ్మకు తొలి గౌరవం ఇచ్చామని, భగవంతుడు తల్లి రూపంలోనే మనతో ఉంటాడని తెలిపారు. ప్రతి ఒక్కరూ జన్మనిచ్చిన తల్లిదండ్రులను గౌరవించడం అలవాటు చేసుకోవాలన్నారు. పరీక్షల సమయం కావడంతో మహిళలు టీవీ చూడడం తగ్గించి పిల్లల చదువుపై శ్రద్ధ చూపాలని సూచించారు. రాత్రికి పాదయాత్ర బృందం లింగంపల్లికి చేరుకుంది. కాగా పూజ శ్రీ నందిని గిరి, విశ్వగిరి, దేవగిరి మహారాజ్ పాదయాత్ర ఉన్నారు. ఆయా గ్రామానికి చెందిన ఉత్సవ కమిటీ సభ్యులు శంకర్ రావు పాటిల్, చంద్రశేఖర్, సిద్దయ్య స్వామి, జగదీష్, రామ్ రెడ్డి, శేఖర్, సిద్ధన్న పాటిల్, పండరినాథ్ పాటిల్, దిగంబర రావు పాటిల్ భక్తులకు ఏర్పాట్లు చేశారు.

# సిపిఎంకి బండారు అంకితభావంతో పనిచేశారు

**జిల్లా కార్యదర్శి నర్సారెడ్డి**

**బూర్గంపహాడ్ : వాస్తవం**



సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు బండారు వెంకటేశ్వర్లు పార్టీకి అంకితభావంతో పనిచేసి ఉద్యమాలు చేశారని కొనియాడారు శనివారం ఐదవ వర్ధంతిని నకిరేపేట గ్రామంలో జెండా ఆవిష్కరించి ఘనంగా నివాళులు అర్పించారు. సిపిఎం కార్యదర్శి లింగస్వామి అధ్యక్షతన సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి జెండా ఆవిష్కరణ చేయగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ బండారు తన చేసిన ప్రజా ఉద్యమాలు ప్రజా పోరాటాలు సిపిఎంకి అంకితభావంతో పనిచేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు పాండవుల రామనాథం, గుంటక కృష్ణ, సీనియర్ నాయకులు దామోదర్ రెడ్డి, శ్యామల అజయ్ కుమార్,బుర్ర వెంకన్న, శాఖ కార్యదర్శి బోళ్ల శ్రీశైలం, కందుకూరు నాగేశ్వరావు, బండారు రాకేష్, పుల్లారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు బండారు లక్ష్మీనారాయణ,సిపిఐ ఎంఎల్ పార్టీ జక్కుల రాంబాబు పాండవుల ఉపేందర్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వార్డు సభ్యుల శిక్షణ విజయవంతం



**వాస్తవం : కాటారం**

కాటారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన వార్డు సభ్యుల శిక్షణ కార్యక్రమం విజయవంతంగా పూర్తైంది. గ్రామాభివృద్ధి, పంచాయతీ పరిపాలన, ప్రభుత్వ పథకాల అమలు విధానం వంటి అంశాలపై సభ్యులకు సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పలువురు వార్డు సభ్యులు మాట్లాడుతూ శిక్షణ కార్యక్రమం చాలా ఉపయోగకరంగా ఉందని తెలిపారు. తమ బాధ్యతలు, అధికారాలపై స్పష్టత వచ్చిందని, గ్రామ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు ఈ శిక్షణ తోడ్పడుతుందని పేర్కొన్నారు. ఎంపీడీవో అడ్డూరి బాబు వార్డు సభ్యులకు సర్టిఫికెట్లు ప్రదానం చేసి గ్రామాభివృద్ధిలో చురుకుగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో మండల అధికారులు, ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు, శిక్షణ సిబ్బంది పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రారంభోత్సవానికి

## సింగిరెడ్డి పద్మారెడ్డికి ఆహ్వానం

**మార్చి 4,5,6 తేదీలలో ప్రారంభ ఆలయ ప్రతిష్ట మహోత్సవాలు**



**మేడిపల్లి : వాస్తవం :** మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని పిఎన్టి కాలనీలో నిర్మిస్తున్న శ్రీ భూనీళ వెంకటేశ్వర స్వామి నూతన ఆలయ ప్రతిష్ట మహోత్సవాలు మార్చి 4,5,6, తేదీలలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొనాలని బోడుప్పల్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి నీ ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రికను అందించి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సింగిరెడ్డి పద్మారెడ్డి మాట్లాడుతూ బోడుప్పల్, పీర్జాదిగూడ ప్రజలు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రారంభోత్సవాలలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రలు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీ దేవస్థానం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**విద్యా కమిషన్ సిఫార్సులు**

## వెంటనే అమలు చేయాలి

**డిటియు జిల్లా కన్వీనర్ సంపతి రమేష్**




**వాస్తవం: వేములవాడ**

విద్యా కమిషన్ నివేదికలను వెంటనే అమలు చేయాలని ధర్మ టీచర్స్ యూనియన్ జిల్లా కన్వీనర్ సంపతి రమేష్ కోరారు. వేములవాడ పట్టణంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ధర్మ టీచర్స్ యూనియన్ జిల్లా కన్వీర్ సంపతి రమేష్ మాట్లాడుతూ... ప్రభుత్వ బడుల పరిస్థితులు అగమ్యగోచరంగా మారాయి. ఈ క్రమంలో పాఠశాల విద్యను బలోపేతం చేసే క్రమంలో విద్య కమిషన్ సిఫార్సులు ఆహ్వానించదగినవి. ప్రభుత్వ పాఠశాలలను ప్రోత్సహించే విధంగా ఉన్నాయి. వీటిని తక్షణమే అమలు చేయాలన్నారు ఈ సమావేశంలో .జిల్లా కో –కన్వీనర్ మల్యాల రామస్వామి,ధర్మ టీచర్ యూనియన్ గౌరవ సలహాదారు మారంపల్లి రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**-మున్సిపల్ చైర్ పర్సన్ కూన వనిత సంతోష్**
**-నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లకు ఘన సన్మానం**

**వాస్తవం : అందోల్**



నాయి బ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని సంగారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ కూన వనిత సంతోష్ తెలిపారు. శనివారం సంగారెడ్డి నాయి బ్రాహ్మణ సేవా సంఘం కార్యాలయంలో సంగారెడ్డి నాయి బ్రాహ్మణ సేవా సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సంగారెడ్డి మున్సిపల్ చైర్పర్సన్ కూన వనిత సంతోష్, వైస్ చైర్మన్ షేక్ షఫీ హైమ్మద్, కౌన్సిలర్లు వీణ హరీష్, నవాజ్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత కిషన్‌లకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ వనిత మాట్లాడుతూ... సం గారెడ్డి నాయి బ్రాహ్మణుల సమస్యలను త్వరగా పూర్తి చేస్తామన్నారు. త్వరలోనే నాయి బ్రాహ్మ ణుల కమిటీ హాల్ కాం గ్రెస్ నేత జగ్గారెడ్డి దృష్టికి తీసుకుపోయి నూతన భవనాన్ని మంజూరు చేసే విధంగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ప్రజలు నూతన పాలకవర్గంపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయ కుండా మున్సి పాలిటీలోని సమస్యలను గుర్తించి వారి పరిష్కారం కోసం నిరంతరంకృషి చేస్తామని తెలిపారు. కౌన్సిలర్లను సమన్వ యం చేసు కుంటూ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ముందుకువెళ్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి నాయి బ్రాహ్మణ సేవా సంఘం పట్టణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**వాస్తవం : తిరుమలగిరి**

తిరుమలగిరి మండల పరిధిలోని వెలిశాల జెడ్ పి హై స్కూల్ నందు స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వివిధ అధికారుల వేశాధారణలో అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు సిహెచ్ రవీందర్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని వాటిని సాధించే దిశగా క్రమశిక్షణతో అడుగులు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం సి హెచ్ యాదగిరి, రామాంజయ్య, ఉమారాణి, సంతోష్, మహేష్, నజీర్, విద్యార్థులు పాల్గొన్నారు.

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా**

# శ్రీనివాస్ రావు బాధ్యతల స్వీకరణ



**మంచిర్యాల : వాస్తవం**

మంచిర్యాల రాజస్వ మండల అధికారిగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసరావు శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గా పని చేసిన పి.చంద్రయ్య పదోన్నతి పై జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)గా విధులు నిర్వహిస్తున్నారు.

# విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి

**వాస్తవం, దౌల్తాబాద్, ఫిబ్రవరి 28:**



విద్యార్థులు చిన్నప్పటినుంచే శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని ప్రధానోపాధ్యాయులు త్యాగరాజు అన్నారు. శనివారం దౌల్తాబాద్ మండలం గాజులపల్లి ప్రాథమిక పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు చేసిన నమూనాలను పరిశీలించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. ఇమ్మానుయేల్ రూపొందించిన అగ్నిపర్వతం నమూనాకు మొదటి బహుమతి, అన్విక, నిహస్వి తయారు చేసిన వాటర్ సైకిల్ ప్రయోగానికి ద్వితీయ బహుమతి లభించింది. జాతీయ సైన్స్ దినోత్సవ ప్రాముఖ్యతను వివరించి భారత ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ సి.వి.రామన్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నవీన్ రెడ్డి, నర్సింలు, జ్యోతి, స్రవంతి, సిఆర్పి రాజు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ తల్లి ఆలయానికి భూమి పూజ చేసిన సర్పంచ్



**వాస్తవం : మరిపెడ**

మండలంలోని తాళ్లఊకల్ అజ్మీర తండాలో ఎల్లమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి శనివారం సర్పంచ్ అజ్మీర రవి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఆలయ నిర్మాణం త్వరితగతిన పూర్తవడానికి తండావాసులు ప్రతి ఒక్కరూ సమిష్టిగా చేయూతనందించి సహకరించాలని సూచించారు. ఆలయ నిర్మాణం పూర్తయిన తర్వాత భక్తులకు సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన రాజకీయ ప్రముఖులు. డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ సతీమణి డాక్టర్ ప్రమీల, డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్ , మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు, అభినవరెడ్డి, పెండ్లి రఘువీరారెడ్డి, గుగులోతు రవి, రఘునందన్ రెడ్డి, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ నమోదు చేసుకోవాలి

**వాస్తవం, దౌల్తాబాద్, ఫిబ్రవరి 28:**



పట్టా పాస్బుక్ కలిగి ఉన్న ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ న మోదు చేసుకోవాలని దుబ్బాక డివిజన్ ఏడిఏ మల్లయ్య అన్నారు. శనివారం దౌల్తాబా ద్ మండలం గాజులపల్లి గ్రామంలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసే విధానాన్ని పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధార్‌తో దేశంలోని ప్రతీ పౌరునికి గుర్తింపు ఇచ్చినట్లుగానే ప్రతి రైతుకు 11 నెంబర్లతో విశిష్ట సంఖ్య మీ కేటాయించాలని కేంద్రం నిర్ణయించిందన్నారు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజ్ చే యాలని సంకల్పంతో ఈ ప్రా జెక్టును చేపట్టినట్లు తెలిపారు. పీఎం కిసాన్ లబ్ధిదారులకు తదుపరి విడత లబ్ధి పొందేందు కు ప్రామాణికంగా ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు తప్పనిసరి అని అన్నారు. దూర ప్రాంతం లో ఉన్న రైతులు మీసేవ కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేసుకోవా లని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ స్వామి, ఏఈఓ సంతోష్ కుమార్, పంచాయతీ కార్యదర్శి హంసకేతన్ తదితరులు పాల్గొన్నారు.

**యూరియా**

# బుకింగ్ ఆప్ ద్వారా అమ్మాలి

**వ్యవసాయ అధికారి జి. వెంకటేష్**



**శంకరపట్నం : వాస్తవం :**

యూరియాను బుకింగ్ ఆప్ ద్వారా మాత్రమే అమ్మాలని సొసైటీ, ఆగ్రోస్, ప్రైవేట్ ఫర్టిలైజర్ డీలర్లకు ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ పై కేశవపట్నం రైతు వేదికలో శనివారం సమీక్ష సమావేశం మండల వ్యవసాయ అధికారి జి వెంకటేష్ నిర్వహించారు. ఏ ఓ ఈ సందర్భంగా మాట్లాడుతూ బుకింగ్ ఆప్ ద్వారా మాత్రమే యూరియా అమ్మాలని, యూరియా వచ్చిన రోజు ఉదయం 9 గంటలకు, మధ్యాహ్నం 12 గంటలకు, సాయంత్రం 4 గంటల కు మాత్రమే ఆన్లైన్‌లో బుకింగ్ కోసం పొందు పరచాలని ఆదేశించారు. దీనివల్ల రైతులు యూరియా కోసం రోజంతా ఫోన్‌లు చూసుకుంటూ ఇబ్బంది పడకుండా, పై సమయంలో మాత్రమే చెక్ చేసు కొని యూరియా బుక్ చేసుకునే అవకాశం ఉంటుందని సూచించారు. సమావేశంలో ఏఈఓ రాజ్ కుమార్ పాల్గొన్నారు.

# అంటరానితనం నిర్మూలించేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి

**వాస్తవం : చిగురుమామిడి:**
మండలంలోని గాగిరెడ్డిపల్లిలో శనివారం పౌర హక్కుల దినోత్సవాన్ని అంబేద్కర్ భవన ఆవరణంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకుడు మంద శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సన్నిల కవిత వెంకటేష్,ఎంపీడీవో విజయ్ కుమార్ హాజరై మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన పౌర హక్కులను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. అంటరానితనాన్ని నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.గ్రామాల్లో ఎక్కడైనా పౌరహక్కులకు భంగం వాటిల్లితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.వివక్ష



లేకుండా ప్రజలందరూ కలిసిమెలిసి జీవించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరేందర్ రెడ్డి,ఆర్ఐ నాగరాజు,వార్డు సభ్యులు వెంకటేశం గౌడ్, మంద శ్రీనివాస్,మానస, సురేష్, శ్రీనివాస్,వార్డెన్ మహేందర్ రెడ్డి,జిపిఓ బాలయ్య,శ్రీనివాస్,పంచాయతీ కార్యదర్శి సంపత్,దళిత సంఘాల నాయకులు,ముత్తయ్య నాగయ్య వివిధ సంఘాల కుల నాయకులు నారల రాజయ్య, రాజశేఖర్ రెడ్డి,సంపత్ రెడ్డి,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఆర్అండ్ఆర్ కాలనీలో ఉచిత బీపీ, షుగర్ పరీక్షలు

**వాస్తవం, గజ్వేల్ ఆర్ సి :**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 7, 8, 9, 10, 11, 12 వార్డుల ఆర్అండ్ఆర్ కాలనీలో నేడు ఉచిత బీపీ, షుగర్ పరీక్షలను బాలాజీ న్యూరో సూపర్ స్పెషలిటీ, జనరల్ హాస్పిటల్ డా. వంశీ కృష్ణ వర్ధన్ రెడ్డి, ఎంబీబీఎస్, ఎమ్డీ, డిఎమ్ (న్యూరాలజీ) ఆధ్వర్యంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఆర్అండ్ ఆర్ ఏటిగడ్డ కిస్టాపూర్ జెడ్పీహెచ్ఎస్ హై స్కూల్ ప్రాంగణంలో శిబిరం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. శిబిరంలో బీపీ, షుగర్ పరీక్షలతో పాటు అవసరమైన వారికి వైద్యుల సలహాలు, ఆహార నియమాలు, జీవనశైలి మార్పులపై సూచనలు అందిస్తున్నట్లు తెలిపారు. పరీక్షల్లో సమస్యలు గుర్తించిన వారికి తదుపరి వైద్య పరీక్షలు, చికిత్సపై మార్గనిర్దేశం చేయనున్నట్లు వెల్లడించారు. ఆర్అండ్ఆర్ కాలనీ పరిధిలోని 20 సంవత్సరాల పైబడిన వారందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ప్రజల ఆరోగ్య రక్షణే లక్ష్యంగా ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# శ్రీ చైతన్యలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**వాస్తవం, హుస్నాబాద్ ;**
జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు శ్రీ చైతన్య స్కూల్‌లో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ అపోలో ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వేముల గణేష్ విచ్చేశారు. కాగా ఇందులో విద్యార్థులు విభిన్నమైన లైవ్ ప్రాజెక్ట్‌లు మరియు మానవ శరీర పనితీరు, ఎలక్ట్రికల్ లిఫ్ట్, ఎర్త్ క్వేక్ అలారం, విద్యార్థుల హాజరు మరియు మార్కులు డిజిటల్ విదానంలో చేయడం, రోబో తయారు చేయడం, అతిథులను రోబోతో స్వాగతించడం, పూల బొకే ఇవ్వడం వంటివి అమితంగా ఆకట్టుకున్నాయి .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా విచ్చేసిన ప్రిన్సిపాల్ వేముల గణేష్ విద్యార్థులు చేసిన ప్రాజెక్టులను సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్య క్రమంలో ప్రధానోపాధ్యాయుడు రాము మాట్లాడుతూ... శ్రీ చైతన్య అంటే విజ్ఞానానికి మోడల్ సాంకేతిక పురోభివృద్ధికి పెట్టింది పేరు అని దానిలో భాగంగా ఈనాడు విద్యార్థులు విభిన్నమైన సైన్స్ ప్రాజెక్ట్స్ ప్రదర్శన చేసారని తెలియజేశారు. ముఖ్య అతిథి గణేష్ మాట్లాడుతు... కొత్త శాస్త్రీయ ప్రాజెక్టులు విద్యార్థులందరినీ ఆకర్షిస్తున్నాయని,విద్యార్థులు చ



దువులతో పాటు వివిధ కార్యక్ర మాలలో పాల్గొని కొత్త ఆవిష్కరణలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య డైరెక్టర్ శ్రీ విద్యా చైర్మన్ శ్రీధర్ డీన్ విజయ్ ,శ్రీశైలం మమత ,లహరిక, సైన్స్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# భక్తుల చెంతకే శ్రీ భద్రాద్రి కల్యాణ తలంబ్రాలు




**వాస్తవం : సిరిసిల్ల**
భద్రాచలంలో శ్రీరామనవమి సందర్భంగా నిర్వహించే శ్రీసీతా రాముల కల్యాణ మహోత్సవానికి సంబంధించిన పవిత్ర తలంబ్రాలను ఆర్టీసీ కార్గో సేవల ద్వారా భక్తుల గృహాలకే పంపిణీ చేయనున్నట్లు సిరిసిల్ల ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రకాష్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా సిరిసిల్ల పాత బస్టాండ్ ప్రాంగణంలోని కార్గో కార్యాలయంలో తలంబ్రాల బుకింగ్ ప్రచార పోస్టర్ ను శనివారం ఆవిష్కరించారు. భక్తులు రూ.151 చెల్లించి కార్గో కార్యాలయం, డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లేదా అధికారిక ఏజెంట్ల వద్ద రశీదు పొందవచ్చని తెలిపారు. శ్రీసీతారాముల కల్యాణ మహోత్సవం అనంతరం తలంబ్రాలను డబ్బులు చెల్లించిన భక్తుల గృహాలకు నేరుగా పంపిణీ చేస్తామని పేర్కొన్నారు. భద్రాచలం వెళ్లలేని భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సెక్యూరిటీ హెడ్ గార్డ్ ధన్మోహన్, బాపు రెడ్డి,ఎడిసి మొహన్, కార్గో ఎగ్జిక్యూటివ్ శేఖర్, సిబ్బంది పాల్గొన్నారు. తళంబ్రాల బుకింగ్ కొరకు ఫోన్ 9441670494, 9553052447,9154298577 నంబర్‌లను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

# నారాయణ పాఠశాలలో ఘనంగా ఎస్ఎల్‌సి అకాడమిక్ ఫెయిర్

## ముఖ్య అతిథిగా పాల్గొన్న శాస్త్రవేత్త ఇస్రో బాల్నగర్ డాక్టర్ సుధాకర్

**మేడిపల్లి : వాస్తవం:** బోడుప్పల్ నారాయణ పాఠశాలలో ఎస్ ఎల్ సి అకాడమిక్ ఫెయిర్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు., ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ సుధాకర్ ఇస్రో బాలానగర్, జిఎం గోపాల్ రెడ్డి, ఏజీఎం బాల పరమేష్,ఆర్ ఎన్ డి హెడ్ మహేశ్వరి, కో ఆర్డినేటర్ లక్ష్మి భవాని, ప్రధానోపాధ్యా యులు జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమా లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇస్రో శాస్త్రవేత్త డాక్టర్ సుధాకర్ మాట్లా డుతూ విద్యార్థులకు చదువుతోపాటు సైన్స్ పై అవగాహన కల్పించి విద్యార్థుల ప్రతిభను వెలికిదీసి దేశానికి మంచి సంస్థలను తీసుకొచ్చే విధంగా విద్యార్థులకు అన్నారు. విద్యార్థులు సైన్స్ మ్యాస్ సోషల్ లాంగ్వేజ్ ప్రాజెక్టులను ప్రయోగ ఆత్మకంగా ప్రదర్శించి ప్రతిభను చాటారు. వినూత్న ఆవిష్కరణలో సృజనాత్మక నమూనాలను ప్రయోగాలను ప్రేక్షకులకు ఆకట్టుకున్నాయి. ఒకటి రెండు తరగతి విద్యార్థులు తరగతిలో పాఠ్యాంశాలను తల్లిదండ్రులకు బోధించే విధంగా విద్యార్థులను తీర్చిదిద్ది క్రమశిక్షణ పట్టుదల కష్టపడి చదివిన నైపుణ్యం కల్పించి ఎస్ ఎల్ సి కార్యక్రమం చేపట్టడం జరిగిందని ముఖ్య అతిథులు అన్నారు. ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం ద్వారా విద్యార్థుల సృజనాత్మకత పరి శోధన దృక్పథం మరియు విద్యా పరి మాణాలను పెంపొందించుకోవచ్చని సందేశం ఇచ్చారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రతిమని చూసి ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు పాల్గొన్నారు.







# పదవీ విరమణ ఉపాధ్యాయునికి సన్మానం



**వాస్తవం: వేములవాడ:** వేములవాడ మున్సిపల్ పరిధిలోని కోనాయిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయులుగా విధులు నిర్వర్తిస్తూ రేగుల ప్రసాద్ ఉద్యోగ విరమణ పొందనున్న నేపథ్యంలో శనివారం ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రేగుల ప్రసాద్ మూడు దశాబ్దాలుగా విద్యార్థులకు,విద్యారంగానికి చేసిన సేవలను పలువురు కొనియాడారు. ఈ సందర్భంగా బాణాల సదానందం మాట్లాడుతూ పాఠశాల విద్యార్థుల క్రమశిక్షణ గురించి వారి అభివృద్ధి గురించి కృషి చేశారని తెలిపారు. జిల్లా విద్యాధికారి జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ చిన్ననాటి మిత్రుడైన రేగుల ప్రసాద్ చిన్నప్పటినుండి కష్టపడి ఈ స్థాయికి వచ్చారని, విద్యార్థులందరు కూడా కష్టపడి మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని ఈ స్థాయికి చేరాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, బంధువులు, స్నేహితులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వాస్తవం



# భగ్గుమన్న పశ్చిమాసియా

## ➤ఇరాన్‌పై ఇజ్రాయిల్,అమెరికా భీకర దాడులు



ప్రపంచం మరో పెను యుద్ధం ముంగిట నిలబడిందా? మధ్య ప్రాచ్యం అగ్నిగుండంగా మారుతోందా? శనివారం తెల్లవారుజామున జరిగిన పరిణామాలు చూస్తుంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ఇన్నాళ్లూ షాడో వార్ లేదా నిశబ్ధ యుద్ధం చేసిన ఇజ్రాయెల్,అమెరికా..ఇప్పుడు నేరుగా ఇరాన్ గడ్డపై విరుచుకుపడ్డాయి.టెహ్రాన్ నగరం బాంబుల మోతతో దద్దరిల్లిపోయింది.

### ప్రతీకార దాడులకు దిగిన ఇరాన్

### ఇజ్రాయెల్ మీద క్షిపణులు, డ్రోన్లతో అటాక్

### పశ్చిమాసియాలో యుద్ధ వాతావరణం

### ఇరాన్ రక్షణ మంత్రి హతం..ముదురుతున్న యుద్ధం


**మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు తీవ్రస్థాయికి చేరుకున్నాయి. అమెరికా బలగాల మోహరింపుతో కొన్ని రోజులుగా నివురుగప్పిన నిప్పులా ఉన్న పశ్చిమాసియా ఈ రోజు ఒక్కసారిగా భగ్గుమంది. ఇరాన్ లక్ష్యంగా అమెరికా తోడుగా ఇజ్రాయెల్ మెరుపు దాడులు చేసింది. తమ సైనిక చర్యను 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ' గా అమెరికా రక్షణశాఖ కార్యాలయం 'పెంటగాన్' పేర్కొంది.ఇక ఇజ్రాయెల్ దాడులను 'ఆపరేషన్ రోరింగ్ లయన్'గా ప్రధాని నెతన్యాహు అభివర్ణించారు. అయితే ఈ దాడులు జరిగిన వెంటనే ఇరాన్ కూడా ప్రతీకార దాడులకు దిగింది. ఇజ్రాయెల్‌పై ఇరాన్ భారీ స్థాయిలో ప్రతీకార దాడులకు దిగడంతో ప్రాంతమంతా యుద్ధ వాతావరణం నెలకొంది. ఈ పరిణామాలతో ఇజ్రాయెల్‌లో ప్రజలు భయాందోళనలకు గురయ్యారు.ఇరాన్ తాజా దాడులకు నేపథ్యం చూస్తే.. కొద్ది గంటల ముందే ఇజ్రాయెల్ - అమెరికా కలిసి ఇరాన్‌పై వైమానిక దాడులు చేశాయి. టెహ్రాన్‌లోని కీలక ప్రాంతాలు, ఇరాన్ సుప్రీం లీడర్ కార్యాలయాల సమీపం, అధ్యక్ష భవనం, నిఘా ప్రధాన కార్యాలయం సహా మొత్తం 30 ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని దాడులు జరిగాయని సమాచారం.**

మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు తీవ్రస్థాయికి చేరుకున్నాయి. అమెరికా బలగాల మోహరింపుతో కొన్ని రోజులుగా నివురుగప్పిన నిప్పులా ఉన్న పశ్చిమాసియా ఈ రోజు ఒక్కసారిగా భగ్గుమంది. ఇరాన్ లక్ష్యంగా అమెరికా తోడుగా ఇజ్రాయెల్ మెరుపు దాడులు చేసింది. తమ సైనిక చర్యను 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ' గా అమెరికా రక్షణశాఖ కార్యాలయం 'పెంటగాన్' పేర్కొంది. ఇక ఇజ్రాయెల్ దాడులను 'ఆపరేషన్ రోరింగ్ లయన్'గా ప్రధాని నెతన్యాహు అభివర్ణించారు. అయితే ఈ దాడులు జరిగిన వెంటనే ఇరాన్ కూడా ప్రతీకార దాడులకు దిగింది. ఇజ్రాయెల్‌పై ఇరాన్ భారీ స్థాయిలో ప్రతీకార దాడులకు దిగడంతో ప్రాంతమంతా యుద్ధ వాతావరణం నెలకొంది. ఈ పరిణామాలతో ఇజ్రాయెల్‌లో ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. ఇరాన్ తాజా దాడులకు నేపథ్యం చూస్తే.. కొద్ది గంటల ముందే ఇజ్రాయెల్ – అమెరికా కలిసి ఇరాన్‌పై వైమానిక దాడులు చేశాయి. టెహ్రాన్‌లోని కీలక ప్రాంతాలు, ఇరాన్ సుప్రీం లీడర్ కార్యాలయాల సమీపం, అధ్యక్ష భవనం, నిఘా ప్రధాన కార్యాలయం సహా మొత్తం 30 ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని దాడులు జరిగాయని సమాచారం. ఈ దాడుల తర్వాతే ఇరాన్ తీవ్రంగా స్పందించింది. తమపై జరిగిన దాడులకు ప్రతీకారంగా డ్రోన్లు, క్షిపణులతో ఇజ్రాయెల్‌పై తొలి దశ దాడిని ప్రారంభించామని ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ ప్రకటించింది. ఈ దాడులు ఇక్కడితో ఆగవని, అవసరమైతే మరింత తీవ్రతరం చేస్తామని కూడా హెచ్చరించింది. తాజా పరిణామాలతో ప్రాంతీయ భద్రత పూర్తిగా దెబ్బతింది. ఇజ్రాయెల్ తన గగనతలాన్ని పౌర విమానా లకు మూసివేసింది. అదే విధంగా ఇరాన్, ఇరాక్ కూడా తమ గగనతలాన్ని మూసివేస్తున్నట్లు ప్రకటించాయి. ఇరాన్‌లో మొబైల్ ఫోన్ సేవలు నిలిచిపోవడంతో సమాచార మార్పిడి కష్టతరంగా మారింది. ఈ యుద్ధ వాతావరణం ఇంకా ఎంతవరకు విస్తరిస్తుందన్నది, ఇరాన్ తదుపరి చర్యలు ఎలా ఉంటాయన్నదానిపై ఆధారపడి ఉంటుందని అంతర్జాతీయ నిపుణులు అంచనా వేస్తున్నారు.

**ఇరాన్ రక్షణ మంత్రి హతం..ముదురుతున్న యుద్ధం..!**

ప్రపంచం మరో పెను యుద్ధం ముంగిట నిలబడిందా? మధ్య ప్రాచ్యం అగ్నిగుండంగా మారుతోందా? శనివారం తెల్లవారుజామున జరిగిన పరిణామాలు చూస్తుంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ఇన్నాళ్లూ షాడో వార్ లేదా నిశబ్ధ యుద్ధం చేసిన ఇజ్రాయెల్,అమెరికా..ఇప్పుడు నేరుగా ఇరాన్ గడ్డపై విరుచుకుపడ్డాయి. టెహ్రాన్ నగరం బాంబుల మోతతో దద్దరిల్లిపోయింది. ఆకాశమంతా దట్టమైన పొగ కమ్మేసింది. అయితే,ఈ దాడుల కంటే సంచలనమైన వార్త మరొకటి ఇప్పుడు ప్రపంచాన్ని కుదిపేస్తోంది. ఇరాన్ రక్షణ మంత్రి అంతం? స్థానిక ఇరాన్ మీడియా కథనాల ప్రకారం.. అమెరికా,ఇజ్రాయెల్ జరిపిన మొదటి విడత వైమానిక దాడుల్లో ఇరాన్ రక్షణ మంత్రి, మేజర్ జనరల్ అమీర్ హతామీ మరణించినట్లు వార్తలు వస్తున్నాయి. 1966లో జన్మించిన హతామీ,కేవలం 14 ఏళ్ల వయసులోనే వాలంటీర్‌గా సైన్యంలో చేరి, ఇరాన్–ఇరాక్ యుద్ధంలో పాల్గొన్న సుదీర్ఘ అనుభవం ఉన్న యోధుడు. 2025 జూన్‌లోనే ఆయనను అగ్రనేత అలీ ఖమేనీ ఆర్మీ కమాండర్–ఇన్–చీఫ్‌గా నియమించారు. అయితే,ఆయన మరణవార్తను ఇరాన్ ప్రభుత్వం గానీ,ఇజ్రాయెల్ సైన్యం గానీ అధికారికంగా ధృవీకరించలేదు. ఇజ్రాయెల్ దాడుల ప్రారంభమైన కాసేపటికే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోషల్ మీడియా వేదికగా రంగంలోకి దిగారు. ఇరాన్‌పై అమెరికా "మేజర్ కాంబాట్ ఆపరే షన్స్"ప్రారంభించిందని ఆయన స్వయంగా ప్రకటించడం సంచలనం సృష్టించింది."అమెరికా ప్రజలను రక్షించుకోవడమే మా లక్ష్యం. ఇరాన్ క్షిపణి వ్యవస్థను,నౌకాదళ సామర్థ్యాన్ని తుత్తునియలు చేస్తాం" అని ట్రంప్ హెచ్చరించారు. ఇటు ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ కూడా స్పందిస్తూ..తమ దేశానికి పొంచి ఉన్న ముప్పును తొలగించడానికే ఈ ముందస్తు దాడులు చేశామని స్పష్టం చేశారు. అమెరికా, ఇజ్రాయెల్ దాడులతో ఇరాన్ మిన్నకుండిపోలేదు. దాడులు జరిగిన కొద్ది గంటల్లోనే ఇరాన్ నుంచి 50 నుంచి 70 బాలిస్టిక్ క్షిపణులు ఇజ్రాయెల్‌పైకి దూసుకొచ్చాయి. దీంతో ఇజ్రాయెల్ రాజధాని టెల్ అవీవ్‌లో ఎమర్జెన్సీ అలర్ట్ ప్రకటించారు. సైరన్ల మోతతో ప్రజలు ప్రాణభయంతో షెల్టర్లలోకి పరుగులు తీశారు. ఇరుపక్షాల మధ్య భీకర దాడులు కొనసాగుతుండటంతో అసలు ఎంతమంది మరణించారు? ఎంత ఆస్తి నష్టం జరిగింది? అనే దానిపై ఇంకా స్పష్టత రాలేదు.

# అంతుచిక్కని ఖమేనీ ఆచూకీ!



### సజీవంగా ఉన్నారంటూ ఇరాన్ మంత్రి వెల్లడి

**టెహ్రాన్, ఫిబ్రవరి 28:** ఇరాన్ సుప్రీం నాయకుడు అయాతొల్లా అలీ ఖమేనీ సజీవంగానే ఉన్నారా? పశ్చిమాసియాలో పూర్తి స్థాయిలో ఘర్షణలు ప్రారంభమైన నేపథ్యంలో ఖమేనీ ఆచూకీ తెలియరానప్పటికీ తనకు తెలిసినంత వరకు ఆయన జీవించే ఉన్నారని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరఘ్చీ బీబీసీ ఇంటర్వ్యూలో వెల్లడించారు. అమెరికా, ఇజ్రాయెల్ ఇరాన్‌పై దాడులు ప్రారంభించిన తర్వాత ఖమేనీకి సంబంధించి ఎటువంటి వివరాలు బయటకు రాలేదు. అయితే ఖమేనీ, ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజేష్కియాన్ సజీవంగా ఉన్నారని అరఘ్చీ చెప్పారు. ఇదిలా ఉంటే త్వరలో ఖమేనీ ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారని అల్ ఆలమ్ టీవీ ప్రకటించింది. ఇరాన్‌లో అమెరికా, ఇజ్రాయెల్ జరుపుతున్న దాడుల లక్ష్యం, ట్రంప్, నెతన్యాహు చేస్తున్న ప్రసంగాలు ఇరాన్‌లో నాయకత్వాన్ని తుడిచిపెట్టి విప్లవానికి మార్గాన్ని సుగమం చేసే విధంగా ఉన్నాయి. నాయకత్వ మార్పే తమ లక్ష్యమని ఈ ఇద్దరు నాయకులు బహిరంగంగా చెప్పనప్పటికీ ఖమేనీ, అధ్యక్షుడి కార్యాలయాలే లక్ష్యంగా జరిగిన ఏడు క్షిపణి దాడులు వారి ఉద్దేశాన్ని స్పష్టంగా సూచిస్తున్నాయి. ఖమేనీ ఆచూకీపై ఇప్పటివరకు అధికారికంగా ఎటువంటి ప్రకటన వెలువడలేదు. అమెరికా, ఇజ్రాయెల్ దాడులు ప్రారంభమైన సమయంలో ఖమేనీ టెహ్రాన్‌లో లేరని, ఆయనను ఓ సురక్షిత ప్రదేశానికి తరలించారని ఇరానియన్ ప్రభుత్వ వర్గాలను ఉటంకిస్తూ రాయిటర్స్ వార్తా సంస్థ తెలిపింది. అమెరికాతో జరిపిన అధికారిక చర్చలు విఫలమైన తర్వాత దాడులు జరుగుతాయని ఇరాన్‌కు సమాచారం ముందుగానే అందిందా? అన్న ప్రశ్నలు కూడా ఉదయిస్తున్నాయి. అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ నివాసంపై దాడి జరిగినప్పటికీ మరణాలపై అధికారికంగా ఎటువంటి ధ్రువీకరణ లేదు. అంతేగాక ఇస్లామిక్ రివ ల్యూషనరీ గార్డ్స్ కోర్ ప్రధాన కార్యాలయంపై కూడా దాడి జరిగింది.